


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8


# 2027 గోదావరి పుష్కరాల తేదీలు ఖరారు

## -జూన్ 26 నుండి జూలై 7 వరకు..!




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2027లో నిర్వహించబోయే గోదావరి పుష్కరాల తేదీలను అధికారికంగా శుక్రవారం ప్రకటించింది. పన్నెండు రోజుల పాటు జరిగే ఈ పుణ్య ఘట్టం 2027 జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 7వ తేదీతో ముగియనుంది. ఈ మేరకు రెవెన్యూ విభాగం శుక్రవారం జి.ఓ.ఆర్.టి. నం.1575 ను జారీ చేసింది.


-ప్రభుత్వ నిర్ణయం వివరాలు

ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడలోని ఎండోమెంట్స్ కమిషనర్ సమర్పించిన ప్రతిపాదనలు, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ అభిప్రాయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ఈ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్ లాల్ జారీ చేసిన ఈ ప్రకటనలో, "2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించబడతాయి" అని స్పష్టం చేశారు. ఈ అధికారిక తేదీలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, దేవస్థానాలు, జిల్లా యంత్రాంగం తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పుష్కరాల తేదీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్‌ను అదే రోజు ఆంధ్రప్రదేశ్ గెజిట్ అసాధారణ సంచికలో ప్రచురించనున్నట్లు కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటనతో గోదావరి నది తీర ప్రాంత ప్రజలు, యాత్రికులు, అధికారులు ఇప్పట్నించే ఏర్పాట్ల ప్రణాళికను రూపొందించుకునేందుకు మార్గం సుగమమైంది.

### అన్నవరం దానాల దందాలో

# ఏడుగురు పురోహితులు..!

- స్పెషల్ గ్రేడ్ పురోహితులకు కూడా గత ఈవో రక్షణ..!
- నూతన ఈవో త్రినాధ్ రావుకు అగ్ని పరీక్ష
- 7 మందిని సస్పెండ్ చేయాలని భక్తుల డిమాండ్..!
- కేవలం రూ.10,000 జరిమానాతో వ్రత పురోహితుల పరోక్ష మద్దతు
- కోట్ల ఆదాయం వచ్చే చోట గత ఈవో అవినీతి రక్షణ




ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో వ్రత పురోహితుల అవినీతి వ్యవహారం ఇప్పుడు నలుగురు స్పెషల్ గ్రేడ్ పురోహితులకు కూడా చుట్టుకుంది.

జాతీయతెలుగు దినపత్రిక సూర్య సం చలన వాస్తవ కథనాలతోభక్తుల నుంచి దానాల పేరిట కొందరు వ్రతపురో హితు లు బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయనే

మిగతా 3లో

### చింతూరు- మారేడుమిల్లి ఘాట్ రోడ్‌లో

# ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదపు మలుపులో పల్టీ కొట్టిన ప్రైవేటు బస్సు
- ప్రమాద స్థలంలో తొమ్మిది మంది మృతదేహాలు
- బాధితులంతా చిత్తూరు బెంగళూరు వాసులే
- ఘటనా స్థలానికి చేరుకున్న మంత్రులు
- మృతుల కుటుంబాలకు 7లక్షల పరిహారం
- క్షతగాత్రులకు 2.5 లక్షల రూపాయలు

-బాధితులను పరామర్శించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, హెూం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మారేడుమిల్లి ఘాట్ రోడ్లో శుక్రవారం తెల్లవారుజామున యాత్రికుల బస్సు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాద ఘటనలో 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 21 మందికి గాయాలయ్యాయి. చింతూరు నుంచి 21 కిలోమీటర్ల దూరంలో చైనా వాళ్ళ అని పిలవబడే ప్రాంతంలో బస్సు అదుపుతప్పి పై ఘాట్ రోడ్ నుండి కింది ఘాట్ రోడ్డు కి మూడు పల్టీలు కొట్టింది. యాత్రికులు అందరూ గాఢ నిద్రలో ఉండటంతో చాలామంది నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. కారు చీకటి. ఎముకలు కొరికే చలి. ఫోన్ సిగ్నల్ పనిచేయని ప్రాంతం. ఎక్కడ ఏముందో కనపడని చీకటి. ఒళ్లంతా రక్తం. కొందరు గాయాలతో బస్సు నుండి బయటకు అద్దాలను పగల కొట్టి రోడ్డు మీదకు వచ్చి వారు చేసిన ఆహాకారాలు దేవుడికే తెలియాలి. అటువంటి హృదయ విధాకర ఘటన. అదే సమయంలో ఒక గంట తర్వాత అటుగా వచ్చిన వాన దారులు ప్రమాదాన్ని సిగ్నల్ ప్రాంతానికి వచ్చి చింతూరు పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే సమయం ఉదయం 5:00 దాటింది. ప్రమాదం జరిగి సుమారు రెండు గంటల తర్వాత కానీ విషయం బాహ్య ప్రపంచానికి తెలియలేదు. విషయం తెలుసుకున్న చింతూరు పోలీసులు స్పందించి 108కు సమాచారం అందించడంతో 5, 108లలో మొత్తం క్షతగాత్రులను చింతూరుకు తరలించారు. చింతూరు ఏరియా ఆసుపత్రి మొత్తం క్షతగాత్రులతో నిండిపోయింది. ఆప్తులను కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితుల రోదన వర్ణనా తీతం. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నక్వాల్, ఏఎస్పి ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడానికి కృషి చేశారు. ఘటన స్థలంలోని మృతదేహాలను ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. ఈ వార్త మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఏపీ ప్రభుత్వం వెంబటే స్పందించి ఉన్నతాధికారులను, ముగ్గురు మంత్రులను, ఎమ్మెల్యే, ట్రైబల్ కమిషన్ను ఘటన స్థానానికి పంపడంతో పాటు క్షతగాత్రులను పరామర్శించి, వారికి అవసరమైన మెరుగైన వైద్యం అందించడానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యతలు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల ఆరవ తేదీన చిత్తూరు నుండి 32 మంది యాత్రికులు, ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు వంటవాళ్లు, ఒక ఆర్గనైజర్ తో కలిపి మొత్తం 37 మందితో బస్సు బయలుదేరింది. చిత్తూరు నుండి బయలుదేరిన యాత్రికుల బస్సు అమరావతి, కోటప్పకొండ,మంగళగిరి, బెజవాడ, ద్వారకాతిరుమల, భీమవరం, పాలకొల్లు, అంతర్వేది,వైశ్య పెనుగొండ,ద్రాక్షారామం, కోటిపల్లి, సామర్లకోట, పితాపురం, అన్నవరం, సింహాచలం, అరసవెల్లి,శ్రీకూర్మం, అరకులోయ, దర్శనాలు పూర్తిచేసుకుని శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకొని భద్రాచలం శ్రీ రామచంద్రస్వామి దర్శనం చేసుకొని శ్రీశైలం మీదగా మళ్లీ చిత్తూరుకు తిరుగు ప్రయాణం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే అరకు నుండి రాత్రి 11 గంటల ప్రాంతంలో మారేడుమిల్లి చేరుకున్న వీరు బస్సు మార్గ మధ్యలో వంటలు చేసుకొని తిని తెల్లవారుజామున భద్రాచలం కు బయలుదేరారు. అల్ప ఉష్ణోగ్రతల కారణంగా విపరీతమైన మంచు ముంచు కురుస్తుంది. మరో అర కిలోమీటర్ల వాళు ప్రయాణం పూర్తి చేస్తే ప్రమాదకరమైన మలుపును ఘాట్ రోడ్ నుండి దాటవచ్చు. అంతలోనే మృత్యువు ప్రమాద రూపంలో పొంచి ఉండి చైనా వాళ్ళు మలుపుకు పై మలుపు నుండి బస్సు అదుపుతప్పి కొండమీద నుండి పల్టీ కొట్టుకుంటూ జారిపడింది. అదృష్టం బాగుండే ఒక చెట్టు బస్సును ఆపివేయడంతో 9 మంది ప్రాణాలు కోల్ పై ప్రవీణ్ ప్రమాదం తప్పింది అదే చెట్టు బస్సును ఆపి ఉండకుండా ఉంటే వృద్ధుల సంఖ్యను ఊహించలేం ఘటనా స్థలాన్ని చూస్తే ఒళ్ళు ముగ్గురులు పొడుస్తుంది అటువంటి ప్రమాదంలో మిగిలిన వారు గాయాలతో బయటపడటం అదృష్టమే.

# కోర్టుకెక్కిన ఆర్అండ్బి రహదారిపై డ్రైన్ ఫిర్యాదుపై విచారణ

**-కోర్టుకు నివేదిక సమర్పిస్తాం -ఆర్అండ్బి డిఈ**





పెరవలి, మేజర్ న్యూస్ : అధికారుల తీరుకు విసుగెత్తిన లబ్ధిదారులు కోర్టు మెట్లు ఎక్కడంతో పెరవలి మండలం అన్నవరప్పాడు వద్ద వడలి ముక్కామల ఆర్ అండ్ బి రహదారిలో మురుగునీరు ఇష్టానుసారంగా వదిలివేయడంతో స్థానికులు గ్రామపంచాయతీ నుండి జిల్లా కలెక్టర్ వరకు పిజిఆర్ఎస్ లో ఆరు నెలల పాటు ఫిర్యాదులు చేయడం జరిగింది. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో లబ్ధిదారులు విసుగెత్తి కోర్టు మెట్లు ఎక్కారు. గ్రామంలో ఆర్అండ్బి రహదారి నిర్మాణ సమయంలో సర్వే ప్రాంతంలో ప్రభుత్వ స్థలం కొన్నిచోట్ల తగ్గినప్పటికీ రోడ్డు విస్తరణ కోసం 22 అడుగులు అవసరం ఉండటంతో రోడ్డుని అనుకున్న ఇల్లుల యజమానులను ఒప్పించి స్థల సేకరణ చేశారు. రోడ్డు నిర్మాణ సమయంలో ఒకవైపున మూడున్నర అడుగులు తీసుకుని ఆక్రమణ తొలగించకపోవడంతో రెండోవైపున ప్రభుత్వ స్థలం రెండు అడుగుల మేర ఆక్రమించుకున్నారు అనే స్థానికుల ఆరోపణలు నేపథ్యంలో లబ్ధిదారులు కోర్టుకు వెళ్లడంతో కోర్టు రోడ్డు యొక్క వాస్తవ పరిస్థితులు చూసి నివేదిక ఇవ్వాలని ఆర్అండ్బి డిఈ కి ఆదేశాలు ఇచ్చారు. దీనిపై డిసెంబర్ 12వ తేదీ శుక్రవారం కోర్టు లో ఉన్న రోడ్డు దగ్గరకు వచ్చి క్షుణ్ణంగా పరిశీలించారు. ఇదే సమయంలో స్థానిక విలేకరులు అడిగిన ప్రశ్నలకు కోర్టుకి నివేదిక ఇవ్వాలని అందుకోసమే తాను వచ్చానని తాను మొత్తం పరిశీలించాను కోర్టుకు నివేదిక సమర్పిస్తానని అన్నారు. రోడ్డుకి ఒకవైపున మూడున్నర అడుగుల స్థలం తీసుకున్నట్లు ఇటీవల నిర్వహించిన మండల సర్వే ద్వారా తెలిసింది అని రెండో వైపున ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైనట్లు ఆ సర్వేలో తెలిసింది అని స్థానికులు విచారణ అధికారికి తెలియజేశారు. డ్రైన్ నిర్మాణం కోసం స్థానిక పంచాయతీ మండల అధికారులు ఆక్రమణ స్థలం అని స్థానికులచే చెప్పబడుతున్న స్థలాన్ని పట్టించుకోకుండా రోడ్డుకి రెండో వైపున డ్రైన్ నిర్మాణం కోసం గృహవాసులను స్థలం ఇమ్మని ఒత్తిడి తేవడంతో కోర్టు కి వెళ్ళిన పరిస్థితి ఇది కనుక తమకు న్యాయం చేయమని కోర్టు మెట్లు ఎక్కిన ఇంటి యజమానులు విచారణ అధికారిని కోరారు. ఈ సమస్యల వలయంలో అధికారులు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తార లేక ఒత్తిడిలకు తలవొగ్గి నివేదిక సమర్పిస్తారో తేలాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో నిడదవోలు ఆర్అండ్బి ఏఈ శ్రీనివాస్, స్థానిక పంచాయతీ కార్యదర్శి సుజాత, విఆర్ఓ వెంపటి శ్రీనివాస్, గృహ యజమానులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ్ ముక్త్‌పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు

సామర్లకోట, మేజర్ న్యూస్ : బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జిల్లా , మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు క్రాఫ్ట్ స్వచ్ఛంద సంస్థల సంయుక్తా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుర్మా రావు గారి అధ్యక్షతన ఉండూరు గ్రామం, సామర్లకోట రూరల్ మండలం, జిల్లా పరిషత్ పాఠశాల నందు బాల్య వివాహ ముక్త భారత్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 16 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అన్నారు. బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. బాలలను స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను కూడా దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి




సమాచారం ఇవ్వాలన్నారు

ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారులు కె. శ్రీనివాసరావు, జె. విజయ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. అనంతరం క్రాఫ్ట్ కోఆర్డినేటర్ బి. కుమారి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్య అనంతరం బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు అబ్దుల్ సి ఎస్ డబ్ల్యు బి. లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

**-ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం -ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో ఎల్పిజి కనెక్షన్లు పంపిణీ చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**




కె.గంగవరం, మేజర్ న్యూస్ : మహిళా సాధికారత, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కె గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మంజూరైన ఎల్పీజీ కనెక్షన్లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ సలాది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దేశంలో పేద కుటుంబాలకు స్వచ్ఛ వంట ఇంధనం (ఎల్పీజీ) కనెక్షన్లు అందించడం లక్ష్యంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన ప్రారంభించారన్నారు.

గ్రామీణ ప్రాంతాల మహిళలకు %ఫ్రా+% కనెక్షన్లను అందించడం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఇంటి పొగ కాలుష్యాన్ని తగ్గించి శ్వాస సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే ఉద్దేశంతో పథకం విజయవంతంగా అమలు జరుగుతుందన్నారు. రామచంద్రపురం నియోజవర్గం లోని ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ నియోజకవర్గంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు త్వరలో ఒక బస్సును ఏర్పాటు చేయనున్నారని, అలాగే ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. ఒక ప్రత్యేకమైన విజన్ తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా నిధులు తీసుకొస్తున్నారని వివరించారు. మహిళాభివృద్ధికి, సాధికారతకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. బిజెపి అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రి చిట్టిబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆపద్బాంధవుడులా ఆదుకుంటున్నారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, బిజెపి నాయకులు సలాది శేఖర్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల సత్యనారాయణ, బిజెపి గంగవరం మండల ఇంచార్జ్ రాఘవేంద్ర, రామచంద్రపురం మండల ఇన్చార్జి అవసరాల వెంకటరమణ మూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షులు బల్లెం నాని తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**- బాల్య వివాహ రహిత భారతదేశాన్ని తీర్చిదిద్దాలి.**

**- చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు**




పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : బాల్య వివాహ్ ముఖ్త్ భారత్ 100 క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మండల న్యాయ సేవాధికార సంస్థ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సంయుక్తంగా మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక ఎన్‌టిఆర్ నగర్ హైస్కూల్ నందు, సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద బాల్య వివాహ్ ముఖ్త్ భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్యాంపెయిన్ 27 నవంబర్ నుండి మార్చ్ 8, 2026 వరకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దేశంలో బాల్య వివాహ్ రహిత దేశంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతుందని, బాల్య వివాహ్ నిరోధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సం.లు పూర్తి కాకుండా, మరియు అబ్బాయిలకు 21 సం.లు నిండకుండా వివాహం చేయరాదని, ఆయన తెలిపారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమని, బాల్య వివాహాల నుండి బాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతీ పౌరుడుపై ఉందన్నారు. బాలలను స్నేహపూర్వక వాతావరణంలో తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాల్య వివాహాలు, బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సాధ్యమైన ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నమైన పంచాయతీ మరియు ప్రభుత్వాధికారులకు తెలియజేయాలని, లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ అడ్వకేట్లు ఎం.రాంబాబు, ఎ.ప్రభూజీలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్లు ఎన్.అప్పలకొండ, ఎన్.హర్షశ్రీ, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, ప్రధానొపాధ్యాయులు మాధవ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి : డిడిఓ శ్యామల



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని పెద్దాపురం డివిజన్ డెవలప్‌మెంట్ అధికారిణి ఎం.శ్యామల సూచించారు. శుక్రవారం మండలంలోని గోరింట గ్రామంలో శానిటేషన్ పనులను డివిజన్ డెవలప్‌మెంట్ అధికారిణి ఎం.శ్యామల, డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆమె పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ నిర్వహించి, ఎస్‌డబ్ల్యూపి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతి కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఎస్‌డబ్ల్యూపి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీలో హౌస్ టాక్స్ వసూళ్ళు, ఐవిఆర్ఎస్ కాల్స్, సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపిటిసి పచ్చిపాల సతీష్, పంచాయతీ సెక్రటరీ ఈశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

**ఆత్రేయపురంలో పేకాట శిబిరంపై దాడి -8 మంది అరెస్ట్, రూ15.200 స్వాధీనం**

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురం కోటేరు పుంత రోడ్డులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 15.200 లు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎవరైనా సరే పేకాట కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాకినాడ జిల్లాలో మోటార్ సైకిల్ దొంగల ముఠాకు చెక్

-రూ.14.50 లక్షల విలువైన 29 బైకులు స్వాధీనం -ప్రధాన నిందితులు అరెస్ట్



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో వరుసగా జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 29 మోటార్ సైకిల్ దొంగతన కేసులను ఛేదించి, మొత్తం ?14,50,000 విలువైన బైకులను స్వాధీనం చేసినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ తెలిపారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను ఎస్పీ కాకినాడలోని తన ఛాంబర్ లో విలేకరులకు వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్, టౌన్ పోలీస్ బృందాలు సంయుక్తంగా దర్యాప్తు కొనసాగించాయి.

అరెస్ట్ వివరాలు కాకినాడ × టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కేసు దర్యాప్తులో ప్రధాన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మొత్తం 29 బైకులు దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. అరెస్టయిన నిందితులు 1. యేగి విజయ్ రంగంపేట మండలం ఎస్టీ రాజాపురం అతనిపై మొత్తం 19 కేసులు 2. నీలపు హర్ష సాయి వర్ధన్ , పశ్చిమగోదావరి జిల్లా పెనుమంత్ర మండలం నెగ్గిపూడి అతనిపై మూడు కేసులు 3. చెర్ల జగన్మోహన్ రెడ్డి పెనుమంత్ర మండలం మార్టేరు గ్రామం అతనిపై 8 కేసులు రిసీవర్లు 4. సలాది బిర్లా పశ్చిమగోదావరి జిల్లా ఆచంట 5.మేడిద సూర్యప్రకాశరావు కోనసీమ జిల్లా అల్లవరం 6 పెనుగొండకు చెందిన అడబాల శ్రీను, 7. రావులపాలెంలోకి చెందిన సలాది శ్రీనివాస్లను అరెస్టు చేశారు దొంగలించిన వాహనాలను నలుగురు రిసీవర్లు కొనుగోలు చేసినందుకు అరెస్ట్ చేశారు. నిందితులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో పార్క్ చేసిన బైకులను గమనించి, ఎవరూ లేని సమయంలో తాళాలు బ్రేక్ చేసి దొంగిలించేవారు. తరువాత వాటిని తక్కువ ధరలకు రిసీవర్లకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.

## వినియోగదారుల హక్కులపై విస్తృత ప్రచారం అవసరం

-వివిధ అధికారులతో జెసి సమావేశం




కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 24న జాతీయ వినియోగారుల హక్కుల దినోత్సవం-2025 పురస్కరించుకుని వినియోగదారుల హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.

గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జేసీ అపూర్వ భరత్.. పౌరసరఫరాలు, విద్య, ఆరోగ్యం, కమర్షియల్ టాక్స్, ట్రాన్స్పోర్ట్, హైయర్ ఎడ్యుకేషన్, ఫుడ్ కంట్రోల్ ఇతర శాఖల అధికారులు, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ సభ్యులుతో జిల్లాలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. జాతీయ వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 18 నుంచి 24 వరకు వారం రోజుల పాటు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందిలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల రక్షణ చట్టం-2019 పై ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేయాలన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 24న జాతీయ వినియోగిదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నం నందు పోటీలు నిర్వహించబడతాయని
జేసీ అపూర్వ భరత్ తెలిపారు.

సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, ఇతర శాఖల అధికారులు, వినియోగదారుల హక్కుల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దానాల దందాలో

# ఏడుగురు పురోహితులు..!

**మొదటిపేజీ తరువాయి...** ఆరోప ణలు రుజు వైనప్పటికీ, గత ఈవో వీర్ల సుబ్బారావు కేవలం నామమాత్రపు జరిమానాలతో మొత్తం ఏడుగురు పురోహితులను కాపాడారనే విమర్శలు తీవ్రమవుతున్నాయి.
నూతనంగా కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆర్ జెడి వేంద్ర త్రినాథ్ రావు సత్యదేవుని పవిత్రత, ప్రతిష్టతో పాటు భక్తుల మనోభావాలు కాపాడడానికి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, గత ఈవో చేసిన తప్పులను సరిదిద్దే దిశగా కఠిన నిర్ణయం తీసుకోవాలని భక్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.
-అవినీతికి అండగా గత ఈవో సుబ్బారావు

కార్తీక మాసం గత నవంబర్ 9వ నిత్య కళ్యాణం మండపంలో జరిగిన వ్రతాలో అక్రమ వసూళ్లు చేశారని... ఫలితం దక్కాలంటే దానాలు ఇవ్వాలని భక్తులను భయపెట్టి అదనపు అక్రమ వసూలు భక్తుల నుంచి వ్రత పురోహితులు చేశారని సూర్యలో సంచలన వాస్తవ కథనాలు ప్రచురితమైంది. భక్తులు కూడా జిల్లా కలెక్టర్‌కి దానాల దందాపై ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిగింది. సీసీ ఫుటేజ్, వాయిస్ రికార్డింగ్‌లో వ్రత పురోహితులు సవితాల వీర వెంకట రమణ, పెద్దింటి తేజస్వి, పెండ్యాల వెంకట రామ భాస్కర కుమార శర్మ తప్పు చేసినట్లు స్పష్టంగా రుజువైంది. అయితే విచారణ రుజువైనా గత ఈవో సుబ్బారావు తీసుకున్న చర్యలు నామ మాత్రం గానే ఉండి అవినీతిని రక్షిస్తున్నాయని భక్తుల భావన.

ముగ్గురు వ్రత పురోహితులకు ఒక్కొక్కరికి రూ.10,000/-లు అపరాధ రుసుము మాత్రమే విధించడం జరిగింది. నలుగురు స్పెషల్ గ్రేడ్ పురోహితులకు (బ్యాచ్ హెడ్స్): చామర్తి వెంకటరెడ్డి పంతులు, పొన్నంపల్లి వెంకట శాస్త్రి, తోయేటి వెంకట హరినాథ సుబ్రహ్మణ్యం, చామర్తి జగ్గారావు ఆ బ్యాచ్‌లలో పర్యవేక్షణ బాధ్యత కలిగినప్పటికీ, వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేవలం వారం రోజులలో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.
-మళ్లీ తప్పు చేయకుండా చర్యలు కావాలి ... భక్తుల ఆవేదన

గత నవంబర్ 9 వ తేదీన కార్తీక మాసం అన్నవరం కొండపై నిత్య కళ్యాణ మండపంలో సుమారు 8000 వ్రతాలు జరిగాయని దేవస్థానం నివేదికలో పేర్కొంది. ఈ భారీ సంఖ్యను బట్టి ప్రతి బ్యాచ్‌లో వ్రత పురోహితులు ఎంత పెద్ద మొత్తంలో వసూలు చేస్తారో అర్థమవుతుంది. ఫలితం దక్కాలంటే అంటూ మైకుల్లో రకాల దానాలు పేర్లు చెప్పి భక్తులను భయపెట్టి అదనపు వసూలు చేస్తున్న బాగోతం స్పష్టంగా సిసి టీవీ ఫుటేజ్‌లో వాయిస్ రికార్డర్‌లో అర్థమైంది. కేవలం రూ పదివేల అపరాధ రుసుముతో ఈ పురోహితులను కాపాడడం ద్వారా భవిష్యత్తులో కూడా వారు నిర్భయంగా ఇదే దందా కొనసాగించేందుకు గత ఈవో సుబ్బారావు పరోక్షంగా అనుమతి ఇచ్చినట్లయింది. సాక్షాత్తు సిసి ఫుటేజ్‌లో వాయిస్ రికార్డర్ రికార్డింగ్ తో సహా తప్పు రుజువైనా, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా మరియు దేవస్థానం ప్రతిష్ట కాపాడేలా గత ఈవో సుబ్బారావు కఠిన చర్యలు తీసుకోలేకపోయారనేది అక్షర సత్యం.
-భక్తుల ఆగ్రహం:

అక్రమ వసూళ్లకు పాల్పడిన ముగ్గురు రెండవ గ్రేడ్ పురోహితులకు రూ.10,000 జరిమానా వేయడం, వారికి రక్షణ కల్పించినట్లేనని భక్తులు మండిపడుతున్నారు. అంతేకాకుండా, వారి బ్యాచ్‌లలో ఈ అవినీతి జరిగినందుకు బాధ్యత వహించాల్సిన నలుగురు స్పెషల్ గ్రేడ్ పురోహితులు ( చామర్తి వెంకట రెడ్డి పంతులు, పొన్నపల్లి వెంకట శాస్త్రి, తొయ్యేటి వెంకట హరనాథ సుబ్రహ్మణ్యం, చామర్తి జగ్గారావు) పై కనీసం క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా కేవలం వివరణ అడగడం ఈవో సుబ్బారావు అవినీతి పరాకాష్టకు నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
-నూతన ఈవోదే... ఘోర అక్రమాలు సరిదిద్దే బాధ్యత!

ఈ నేపథ్యంలో, దేవస్థానంలో క్రమశిక్షణ, పారదర్శకత తీసుకురావాలనే ఆశతో ఉన్న నూతన ఈవో వేంద్ర త్రినాథ్ రావుపై భక్తులందరూ దృష్టి సారించారు.
-నూతన ఈవోపై భక్తుల ప్రధాన డిమాండ్...
- 7 గురిపై సస్పెన్షన్ : విచారణలో తప్పు రుజువైన ముగ్గురు వ్రత పురోహితులను, మరియు వారి బ్యాచ్‌లలో అక్రమ వసూళ్లకు బాధ్యత వహించిన నలుగురు స్పెషల్ గ్రేడ్ పురోహితులను (బ్యాచ్ హెడ్స్) కూడా వెంటనే సస్పెండ్ చేయాలి.
- గట్టి సంకేతం : నామమాత్రపు జరిమానా రద్దు చేసి, సస్పెన్షన్ ద్వారా మాత్రమే భవిష్యత్తులో మళ్లీ ఏ వ్రత పురోహితుడూ ఇటువంటి తప్పు చేయకుండా గట్టి హెచ్చరిక ఇవ్వగలుగుతారు.
- నిర్ణయం తక్షణమే : గత ఈవో చేసిన తప్పులను సరిదిద్ది, దేవస్థానం పవిత్రతను కాపాడి, భక్తుల నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు త్రినాథ్ రావు తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. ఈవో త్రినాథ్ రావు గత అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నాలను పక్కనపెట్టి, నిజమైన క్రమశిక్షణ చర్యలు తీసు
కుంటారా లేదా అనేది వేచి చూడాలి.

## నాణ్యతతో సకాలంలో పంపిణీ చేయండి - చౌక దుకాణాల- గ్యాస్ ఏజెన్సీల డీలర్లకు జేసి ఆదేశాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో చౌక దుకాణాలు, వివిధ గ్యాస్ ఏజెన్సీల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు, ఎల్పిజీ గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వ నిబంధనలకు లోబడి లబ్ధిదారులు సంతృప్తి చెందేలా నాణ్యతతో, సకాలంలో పంపిణీ చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ చౌక దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీల డీలర్లను ఆదేశించారు.

గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీలు, చౌక దుకాణాల ప్రతినిధులు, గ్యాస్ డెలివరీ బాయ్స్ తో సమావేశం నిర్వహించారు. ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు, నిత్యవసర సరుకుల పంపిణీ, నాణ్యత వంటి అంశాలపై జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పలు గ్యాస్ ఏజెన్సీలపై అందుతున్న ఫిర్యాదులు నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలో డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయాలన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివేరి సమయములో అదనపు ఛార్జీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ తెలిపారు. 15 కిలోమీటర్ల పరిధిలోని వినియోగ దారుల నుంచి డీలర్ అదనంగా వసూలు చేయకూడదని, ఈ నిబంధనలకు అతిక్రమించిన డెలివరీ బాయ్స్ ను హెచ్చరించాలని, లేనియెడల గ్యాస్ ఏజెన్సీలపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వారం ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ప్రకారం మన జిల్లా దీపం-2 పథకం పథకంలో 9వ ర్యాంక్ లో



వుందన్నారు. ఈ ర్యాంక్ మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. గ్యాస్ సిలిండర్లకు అదనపు ధర వసూలు అరికట్టేలా లీగల్ మెట్రాలజీ ఇతర శాఖల అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఫిర్యాదులు అందిన ఏజెన్సీ లకు షో కాస్ నోటిస్ లు జారీ చేసి, వివరణ ఆధారంగా తగు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యతతో, సకాలంలో పంపిణీ చేయాలని డీలర్లను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్ఎస్ఎస్. సత్యనారాయణ రాజు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్, సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్, టెక్నికల్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్లు, గ్యాస్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, చౌక దుకాణాల డీలర్లు, గ్యాస్ డెలివరీ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.




## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
13 డిసెంబర్ 2025

# కార్మిక శాఖ మంత్రికి భవన నిర్మాణ కార్మికుల గోడు వినిపించదా..!

**-సంక్రాంతి లోపు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునః ప్రారంభించాలి : రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ**



కాకినాడ, మేజర్ న్యూస్ : ఏపీ బిల్డింగ్ & కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాకినాడలో స్థానిక సాంబమూర్తి నగర్ పి .ఆర్ భవన్ లో టి. అన్నవరం అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రమాదాలు పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ & కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనులు చేస్తున్న కార్మికులకు బ్రతుకు భారమైందని, సొంత ఊర్లో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి దావరించిందని గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వం మేలని ఆశించిన ఫలితం లేదని ప్రభుత్వాలు మారినా పాలన మారలేదని ఒకే విధంగా ఉందని ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన భవన నిర్మాణ కార్మికుల నిధులు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల గోడు కార్మిక శాఖ మంత్రి కి వినిపించదా అని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 110 కోట్లు భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్ ఉన్నాయని పెండింగ్ క్లైమ్లు తక్షణమే విడుదల చేయాలని అనేకసార్లు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్లు చందంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు, కార్మికులకు పథకాల అమలు చేయాలంటే నిధులు లేవని కానీ స్కిల్ డెవలప్మెంట్ పేరుతో 70 కోట్లు విడుదల చేస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ కు మేం వ్యతిరేకం కాదని కానీ భవన నిర్మాణ కార్మికుల కోసం చెల్లిస్తున్న సెస్ నిధులు ఖర్చు చేయకుండా ప్రభుత్వనిధులు కేటాయించి స్కిల్ డెవలప్మెంట్ చేయాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘాలను, కలిసొచ్చే ఇతర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ఆయన అన్నారు. తాటిపాక మధు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటే దానికి కారణం భవన నిర్మాణ కార్మికుల సంఘాలే అని ,సంక్షేమ బోర్డు పథకాలు అమలు జరగాలంటే రాజకీయ పార్టీలకు అతీతంగా, ఏ పార్టీలో ఉన్న పథకాల అమలకు పోరాటాలు నిర్వహించాలని, అప్పుడే పథకాలుఅమలు అవుతాయని ఆయన అన్నారు. కులమతాలను, రాజకీయ పార్టీలను పక్కనపెట్టి ఒకటే ఏజెండాగా సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేసే వరకు పోరాడుదాం అని ఆయన అన్నారు. ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రమాదాలపై సదస్సు కాకినాడలో నిర్వహించామని, ఈ సదస్సుకు అమలాపురం, రాజమండ్రి, కాకినాడ జిల్లా కాకినాడ, సామర్లకోట ,పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, వీర్ కమల్,శారదా దేవి గుడి, ఏపీఎస్పీ, తిమ్మాపురం, నడకుదురు, జై రామారావు పేట, తదితర ప్రాంతాల నుండి యూనియన్ ముఖ్య బాధ్యులు హాజరయ్యారని, ఈ సదస్సుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంక్రాంతి తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాల అమలుపై భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని, నిర్మాణ రంగంలో రంగాల సభ్యులను సమీకరించి,కూలి రేట్లు పెంపుదలకు పెంపుదలకు కృషి చేస్తామని, భవన నిర్మాణ కార్మికు లకు ఏ ప్రమాదాలు జరిగినా సాంబమూర్తి నగర్ లో ఉన్న యూనియన్ కార్యాలయానికి తెలియచేయాలని, నిర్మాణ కార్మికులకు అండగా వారి సమస్యలపై ఏపీ బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే.సత్తిబాబు, అమలాపురం యూనియన్ అధ్యక్షులు బోనం చిన్న, రాజమండ్రి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, పెద్ది రెడ్డి త్రిమూర్తులు, పి. సత్తిబాబు, కురుసా నాగేశ్వరరావు, సాక రామకృష్ణ, గదుల నూకరాజు, సత్తిబాబు, మంగరాజు,అర్జున్ రావు, మాతా కృష్ణ, నమ్మి బాలకృష్ణ,రామకృష్ణ తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన పథకానికి విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం అనపర్తి ద్వారంపూడి ఆదిరెడ్డి రమ్య దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ 25,100 వేలు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు చైర్మన్ ముదునూరు వెంకట్ రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూరి చక్రధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ వై.శ్రీను స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

## తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో ఆత్రేయపురం వాసి సీతారామరాజు విజయం -గ్రామంలో సంబరాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం రుద్రూరు మండలం అక్బర్ నగర్ గ్రామ సర్పంచిగా ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి సీతారామరాజు ఘన విజయం సాధించారు 10 వార్డుల్లోనూ విజయం సాధించారు. గతంలో ఇక్కడ నుండి వెళ్లి అక్కడ స్థిరపడ్డారు వివిధ సామాజిక కార్యక్రమాలు చేస్తూ అక్కడ పేరుగాంచారు. గ్రామంలో పలువురు ఈయనను అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ప్రచారం చేశారు. హోరా హోరీగా జరిగిన ఈ పోటీల్లో సమీప ప్రత్యర్థి పై 400 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం పేరాజు కుటుంబ సభ్యులు స్నేహితులు అక్కడికి తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో గ్రామంలో హర్షాతి రేఖలు వ్యక్తం మయ్యాయి.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లిమెట్ల గ్రామంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. శుక్రవారం తాము సూరిబాబు నేతృత్వంలో 15 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఏజెన్సీలో చలి ఎక్కువగా ఉండటం వల్ల చలి తీవ్రతను తట్టుకునేందుకు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి తాముసూరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈకాఆది నారాయణ, గాంధీ, శ్రీను,తాము రాము,బొరగా రామకృష్ణ తదితరులు పున్నారు.

## రాజమండ్రిలో కాక్స్ & కింగ్స్ కొత్త ఫ్రాంచైజీ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రావెల్ హౌస్ అయిన కాక్స్ & కింగ్స్, రాజమండ్రిలో తన సరికొత్తఫ్రాంచైజీని అధికారికంగా ప్రారంభించింది. రాజమండ్రిలోని తిలక్ రోడ్డు దారి సాయిబాబా ఆలయ ఎదురుగా ఈ & ఎస్ రెడ్డి కాంప్లెక్స్లో కార్యాలయం ఏర్పాటు చేశారు. గోదావరి నది ఒడ్డున ఉన్న సాంస్కృతిక మరియు వాణిజ్యకేంద్రమైన రాజమండ్రి, దేశీయ ప్రయాణాల నుండి అంతర్జాతీయసాహసాల వరకు విభిన్న అనుభవాలను కోరుకునే ఆకాంక్షించే ప్రయాణికులలో స్థిరమైన పెరుగుదలను చూస్తోందని ఆ సంస్థ ప్రతినిధి అన్నారు. కొత్త కాక్స్ %డ% కింగ్స్ ఫ్రాంచైజ్ ఈ పెరుగుతున్న డిమాండ్ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వీటిలో అన్నీ కలిసిన హాలిడే ప్యాకేజీలు, గ్రూప్టూర్లు, అనుకూలీకరించిన ప్రయాణ ప్రణాళికలు మరియువిమానాలు, హోటళ్ళు, వీసాలు మరియు ప్రయాణ బీమా కోసంవ్యక్తిగత బుకింగ్లు ఉన్నాయని చెప్పారు. "రాజమండ్రి ఆంధ్రప్రదేశ్లోని మా నెట్వర్క్కు ఒక ముఖ్యమైన అదనంగా ఉందని, నగరం యొక్క పెరుగుతున్న కనెక్టివిటీ మరియు క్యూరేటెడ్ ట్రావెల్ పట్ల పెరుగుతున్న అభిరుచి మా విస్తరణకుసహజ ఎంపికగా మారాయన్నారు. ఈ కొత్త ఫ్రాంచైజ్తో తాము విశ్వసనీయ కాక్స్ మరియు కింగ్స్ నైపుణ్యాన్ని మా కస్టమర్లకు దగ్గరగా తీసుకొస్తామన్నారు. టైలర్ మేడ్ వెకేషన్ల నుండి సజావుగా ప్రయాణ మద్దతు వరకు ప్రతిదీ ఒకే పైకప్పు కింద అందిస్తున్నామని చెప్పారు. రాజమండ్రి ఫ్రాంచైజ్ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో విస్తరించడానికి కాక్స్ & కింగ్స్ యొక్క కొనసాగుతున్న వ్యూహంలో మరొక మైలురాయిని సూచిస్తుందని తెలిపారు.

# ముగ్గురు మంత్రులు పరామర్శ



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన 9 మంది మృతుల కుటుంబాలను, గాయపడ్డ క్షతగాత్రులను ముగ్గురు రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యరాణి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిలతో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిలు చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాద ఘటనస్థలాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు చింతూరు సీహెచ్సీలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను, గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.-ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుంది బస్సు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండటంతో పాటు ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు పేర్కొన్నారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంధిని వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఆసుపత్రిలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఇతర వైద్యశాలల్లో వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మృతదేహాలను స్వస్థలాలకు చేర్చడంతో పాటు క్షతగాత్రులను భద్రంగా ఇళ్లకు చేర్చడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలు పర్యవేక్షణలో వారి వారి స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చిత్తూరు జిల్లా కేంద్రానికి వెళ్ళిన తరువాత అక్కడ నుండి వారి స్వగ్రామాలకు పంపించడానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.-మృతుల కుటుంబాలకు రూ. 7 లక్షల ఎక్స్గ్రేషియా

చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలతో పాటు గాయపడ్డ క్షతగాత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాష్ట్రం ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు మొత్తం రూ. 7 లక్షలు ఒక్కొక్క మృతుని కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులకు ప్రభుత్వం రూ. 2 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ క్షతగాత్రులకు రూ. 50 వేలు ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు.

## ప్రజా దర్బార్కు పోటెత్తిన అర్జీదారులు



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజా దర్బార్లు నిర్వహించడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. శుక్రవారం జరిగిన 34వ వారం ప్రజాదర్బార్ కు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. రీయింబర్స్మెంట్, పింఛన్లు, తల్లికి వందనం , సీఎంఆర్ఎఫ్ , చంద్రన్న బీమా,వంటి పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతుందన్నారు. రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఫీజు . చంద్రన్న బీమా, పై వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు కార్యాలయ ఇన్ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. .ఈ వారం మొత్తం 20 అర్జీలు వచ్చినట్లు, అందులో 10అర్జీలను వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రజా దర్బార్లో పాల్గొన్న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్లు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించిందన్నారు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న అనపర్తి నియోజకవర్గం కాండ్రేగుల గ్రామంకు చెందిన యువతకు ఆపరేషన్ చేయించుకునేందుకు ఎన్ఓసీ అందించేందుకు తక్షణం కార్యాలయం సిబ్బంది తక్షణమే స్పందించి ఎల్ఓసి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు, నాయకులు న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, సిరియాల కొండబాబు, కామాడి దశరథ్, డిఆర్సిసి సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వైభవంగా నిర్వహణ



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గేదెల నూకరాజు కళ్యాణ మండపం లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పట్టణ పేదల నిర్మూలన సంస్థప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకరాజు, స్థానిక నాయకులు ఏ. సత్య నారాయణ , విభిన్న ప్రతిభావంతులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకరాజు మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులకు అవకాశాలు, శిక్షణ మరియు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తుచేశారు. వారిలో నిక్షిప్తమైన ప్రతిభను వెలికితీసి సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వేడుకలు వారికి ప్రోత్సాహాన్నందించే వేదికగా నిలుస్తాయని వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులు శాఖ సహాయ సంచాలకులు ఏ.వై. శ్రీనివాస్ మాట్లాడుతూ, డిగ్రీ మరియు ఆపై చదువుతున్న ఎనిమిది మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు రూ.45,000/- విలువైన మొత్తం రూ.3,60,000/-కు సమానమైన ల్యాప్‌టాప్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో సుమారు 550 మంది విభిన్న ప్రతిభావంతులు పాల్గొనడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి ఏ. సత్యనారాయణ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జిల్లా స్థాయిలో ఫలితాలందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి విభిన్న ప్రతిభావంతుడు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను వినియోగించుకుని స్వయం సమర్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను, పాల్గొని ప్రయోజనం పొందిన విభిన్న ప్రతిభావంతులను అభినందించారు.

# అత్యవసర పరిస్థితుల్లో విలువైన మెడికవర్ సేవలు -కాకినాడ వైద్య బృందం ప్రకటన

కాకినాడ, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గం, ఉండూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రమాదకర పురుగుల మందు సేవించి అత్యంత ప్రమాదకర పరిస్థితిలో మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ అత్యవసర విభాగానికి తరలించబడిన రోగి ప్రాణాలను డా వసంత కుమార్ నేతృత్వంలోని వైద్య నిపుణుల బృందం విజయవంతంగా రక్షించడం జరిగింది. డా వసంత కుమార్, జనరల్ ఫిజిషన్ మాట్లాడుతూ, రోగి ఆసుపత్రికి చేరుకునే సమయానికి శ్వాసలో ఇబ్బంది, అధిక విష ప్రభావ లక్షణాలు, తీవ్రమైన దగ్గు, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన పరిస్థితుల్లో అత్యవసర విభాగ వైద్యులు వెంటనే అవసరమైన ప్రాథమిక చికిత్సను అందించి, ఐసీయూకు తరలించారు, నిష్ణాతులైన క్రిటికల్ కేర్ వైద్యులు రోగిని నిరంతరం పర్యవేక్షిస్తూ మరియు సమిష్టి గా వైద్యం అందించాము అని తెలిపారు. ఈ రకమైన పురుగుల మందు సేవనం చాలా ప్రమాదకరమని, ఎంత తక్కువ సమయంలో రోగిని ఆసుపత్రికి తరలిస్తే ఫలితము అంత ఆశాజనకం గా ఉంటుంది అని పేర్కొన్నారు. రోగిని ఆసుపత్రికి తరలించడం అత్యంత కీలకమైన అంశము అని తెలిపారు. డా అరవింద్, క్రిటికల్ కేర్ వైద్యులు మాట్లాడుతూ, విష ప్రభావాన్ని నియంత్రించడానికి అవసరమైన మందుల్ని సమయానుకూలంగా అందించడం, శ్వాసను స్థిరపర్చేందుకు వెంటిలేటర్ సపోర్ట్ కల్పించి, నిరంతర పర్యవేక్షణ చేయడం ద్వారా వైద్య బృందం రోగి కి కావాల్సిన వైద్య సహాయం అందించడం ద్వారా ఆరోగ్య పరిస్థితిని క్రమంగా మెరుగుపరిచామని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శుభాకర రావు గారు మాట్లాడుతూ, ఇటువంటి అధిక ప్రమాదకర పురుగుల మందును సేవించిన




రోగిని వెంటనే ఆసుపత్రికి తరలించడం అత్యంత కీలకమైన అంశం. మా వద్ద ఉన్న అత్యాధునిక ఎమర్జెన్సీ విభాగం, అనుభవజ్ఞులైన అత్యవసర వైద్య బృందం మరియు క్రిటికల్ కేర్ విభాగ వైద్య నిపుణులు మరియు వివిధ విభాగాల వైద్యులు పాల్గొని విష ప్రభావాన్ని తగ్గించడంలో వేగంగా, సమన్వయంతో పనిచేశారు. సమయానికి సరైన చికిత్స అందించడం వల్ల రోగి ప్రాణాలను విజయవంతంగా రక్షించగలిగాం. ప్రజల్లో విషపదార్థాల ప్రమాదాలపై అవగాహన పెరగాలి అని ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో సమయం వృథా చేయకుండా ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా మల్టీ స్పెషాలిటీ కేర్ వసతులు ఉన్న ఆసుపత్రికి తరలించడం అత్యంత అవసరం," అని అన్నారు.

ఈ సమావేశంలో డా వసంత కుమార్, డా అరవింద్, డా మణికంఠ, సెంటర్ హెడ్ శుభాకర రావు, మెడికల్ సూపరింటెండెంట్ డా జాసన్ ఇసాక్, మరియు రోగి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సినిమా రోడ్ గల ఎస్సార్కె సెంటరులో ఈనెల 9న జరిగిన హత్యకేసులో ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందని 3వ పట్టణ సిఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. రోడ్ ప్రక్కన చెప్పులు కుట్టుకునే కీర్తి సత్యనారాయణ(45) కాపు అను ఆసామిని మార్కెట్ ఏరియాకు చెందిన ముద్దాయి అత్తిలి రంగ(42) మద్యం సేవించి వచ్చి చెప్పులు కుట్టే చోట ఉండే పదునైన చాకుతో కీర్తి సత్యనారాయణ ఎడమ చాతిపై బలంగా పొడిచి పరారు అయినట్లు తెలిపారు. మృతుడితో సహజీవనం చేస్తున్న మహిళ జిజిహెచ్ కు తీసుకొని వెళ్ళగా అక్కడ చనిపోయినట్లు పిర్యాది ఇచ్చిన పిర్యాదు ప్రకారం హత్య కేసు నమోదు చేయడమైనదన్నారు. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,కాకినాడ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాటిల్ దేవరాజ్ మనిష్ నేరస్థలంను సందర్శించి దర్యాప్తు అధికారి అయిన కాకినాడ 3 వ పట్టణ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ కెవిఎస్ సత్యనారాయణకి పలు సూచనలు చేసి దర్యాప్తు పగడ్బందిగా చేపట్టాలని తెలియచేసి పరారిలో ఉన్న ముద్దాయి అత్తిలి రంగ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కాకినాడ సబ్ డివిజన్ ఎఎస్పీ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్, సిబ్బంది ముద్దాయిని అరెస్ట్ చేశామని తెలిపారు. ముద్దాయి తన నేరమును అంగీకరించాడని అన్నారు.మృతుడు కీర్తి సత్యనారాయణ ముద్దాయిని సంఘటనకు ముందు రోజు మద్యం త్రాగి అసభ్యకరంగా తిట్టగా దానిని మనసులో పెట్టుకుని ముద్దాయి మృతుడుని చంపాలనే ఉద్దేశ్యపూర్వకంగా అతనితో ఘర్షణకు దిగి అక్కడే ఉన్న చెప్పులు కుట్టుకునే చాకుతో పొడిచి చంపినట్లు తెలిపారు. సదరు ముద్దాయి వద్ద నుండి నేరంనకు ఉపయోగించిన చాకు మరియు నేర సమయంలో ముద్దాయి ధరించిన బట్టలును స్వాధీనపర్చుకున్నామన్నారు. ఈ సందర్భంగా హత్య కేసును త్వరితగతిన చేదించి ముద్దాయిని చాకచక్యంగా అరెస్ట్ చేసిన 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.సత్యనారాయణ,3వ పట్టణ ఎస్సై ఎమ్.సాగరబాబు,హెచ్సి సతీష్,పిసి జి. శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## 'అల్లూరి' జిల్లాలో ఘాట్ రోడ్లపై.. -రాత్రిపూట భారీ వాహనాల ప్రయాణం నిషేధం..!



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఘాట్ రోడ్లపై రాత్రిపూట భారీ వాహనాల రాకపోకలు, ప్రయాణంపై ప్రభుత్వం నిషేధం విధించింది. మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్ లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 మంది యాత్రీకులు మృత్యువాత పడిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రమాదాలపై స్పందించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర హెూం మంత్రి అనితతో పాటు పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయంపై ప్రకటన చేశారు. అల్లూరి జిల్లాలోని ఘాట్ రోడ్లు, వంతెనలపై చలికాలం వల్ల పొగమంచు పరిస్థితులు తీవ్రమయ్యే సమయంలో ప్రయాణీకుల భద్రత దృష్టిలో ఉంచుకొని పోలీసు అధికారులు ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. రాత్రి 10:00 గంటల నుండి తెల్లవారు జామున 5:00 గంటల వరకు జిల్లా పరిధిలోని ఘాట్ రోడ్డులపై అన్ని రకాల భారీ వాహనాలు (హెవీ గూడ్స్ వెహికల్స్), భారీ ప్రయాణ వాహనాలు (హెవీ పాసెంజర్ వెహికల్స్) అనుమతించబడవని స్పష్టం చేశారు. అటవీ ప్రాంతంలో పొగమంచు సాంద్రత అధికంగా ఉండటం, ఘాట్ రోడ్లు/వంతెనలు ప్రమాదకరమైనవి కావడంతో, పొగమంచు వలన దృశ్యమానత మరింత తగ్గి, ప్రమాదాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ నియమాలు ఉల్లంఘించే భారీ వాహనాలు సిబ్బంది చట్టబద్ధ చర్యలు ఎదుర్కొంటారని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. రాత్రి సమయంలో చిన్న వాహనాల డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని, వేగాన్ని తగ్గించాలని, అవసరమైన లైట్లను ఉపయోగించాలని అధికారులు కోరుతున్నారు. ఈ కాలపరిమితి ప్రస్తుతం పొగమంచు పరిస్థితులు మెరుగుపడే వరకు కొనసాగుతుందని, ఇంకా వివరాలు అవసరమైన ప్రయాణీకులు సంబంధిత పోలీసు స్టేషన్లలో సంప్రదించాలని కోరారు.

## 'ట్రామా' కేర్ కేంద్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు

-ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి ఖితపూర్వక సమాధానం



కాకినాడ, మేజర్ న్యూస్ : 11, 12 వ ఐదేళ్ల ప్రణాళికల్లో భాగంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'ట్రామా' కేర్ కేంద్రాలను రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించినట్టు కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ వెల్లడించారు. 'ట్రామా' కేర్ కేంద్రాలు నిర్వహణ, భవిష్యత్తు ప్రణాళికలపై శుక్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న మరణాలను గణనీయంగా తగ్గించడంతోపాటు, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్రం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో 196 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లో అత్యధికంగా 14 ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, కాకినాడ జిల్లాలో తుని, కాకినాడలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు మంత్రి వివరించారు. రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు 'ట్రామా' కేంద్రాలకు పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు తక్షణం విడుదల చేయడంతో పాటు, ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, నిపుణులైన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ని మరింత పెంచి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్టు కేంద్రమంత్రి తెలిపారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు.

## ఎమ్.ఎస్.ఎన్ జూనియర్ కళాశాలలో ఉచితంగా సివిక్స్ మెటీరియల్ పంపిణీ



కాకినాడ, మేజర్ న్యూస్ : విద్యార్థులంతా ప్రత్యేక స్టడీ అవర్స్ లో సమయాన్ని సద్వినియోగం చేసుకుని దీక్ష,పట్టుదలలతో పాఠ్యాంశాలను ఆకలింపు చేసుకుని ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కాకినాడ జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, పి.ఆర్. జూనియర్ కళాశాల సీనియర్ సివిక్స్ అధ్యాపకులు డాక్టర్. పి.వి. కృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక జగన్నాథపురం, ఎమ్.ఎస్.నాయకర్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల నందు శుక్రవారం సాయింత్రం ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీ టి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన "ఉచిత సివిక్స్ మెటీరియల్ పంపిణి" కార్యక్రమానికి డాక్టర్ పి.వి. కృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణి చేసి దిశా నిర్దేశనం చేశారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీ రాజశేఖర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులలో మెరుగైన ఉత్తీర్ణత శాతమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు పిలుపు మేరకు సంకల్ప -50 రోజులు ప్రణాళికలో భాగంగా విద్యార్థులను అభ్యాసన సామర్థ్యములను ఆధారంగా చేసుకుని ఏ,బి,సి కేటగిరిలుగా గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామన్నారు
అనంతరం డాక్టర్ పి.వి. కృష్ణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ టి. రాజశేఖర్, అధ్యాపకులు 150 మంది విద్యార్థులకు సివిక్స్ ప్రత్యేక మెటీరియల్ అందించడమైనది. ఈ మెటీరియల్ అందించుటకు ఆర్థికంగా సహకరించిన కళాశాల సివిక్స్ అధ్యాపకులు చిట్టూరి చిట్టిబాబును వారు ప్రత్యేకంగా అభినందించారు.

## యూనివర్సల్ హెల్త్ కవరేజ్ 2025 అవగాహన కార్యక్రమం

-పట్టణ ఆరోగ్య కేంద్రం, కంబాలపేటలో నిర్వహణ - ముఖ్య అతిథిగా డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా ఎన్.సి.డి. ప్రోగ్రామ్ అధికారి డా. హరిచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ 2025 అవగాహన కార్యక్రమం శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రం, కంబాలపేట, రాజమండ్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అధికారి సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి పాల్గొని, ప్రభుత్వ వైద్య సదుపాయాలు మరియు ఆరోగ్య సిబ్బందికి ఎదురయ్యే సమస్యలపై చట్ట పరమైన హక్కుల గురించి వివరించారు. అలాగే, జిల్లా లీగల్ సర్వీసెస్ తరఫున ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అందచేస్తున్న వైద్య సదుపాయాల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.
డా. హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం వైద్య రంగంలో చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, యాప్‌లు, సేవల వివరాలను వైద్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో డా. అఖిలేంద్ర (జిల్లా మెంటల్ హెల్త్), డా. అనూహ్య (యు. పి. హెచ్. సి., కంబాలపేట), జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రం, కంబాలపేట హెచ్.వీ., %ూచీవీ, ాూనాూ% సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**-గాయపడిన ప్రయాణికులను మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రికి తరలించాలి -చింతూరు మారేడుమిల్లి ఘాటి పై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి : సిపిఎం**



చింతూరు, మేజర్ న్యూస్: చింతూరు మారేడుమిల్లి ఘాటిపై జరిగిన బస్సు ప్రమాదం బాధాకరమని, ప్రభుత్వం తక్షణమే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి, కాకినాడ హాస్పిటల్స్ కి తరలించాలని, ఘాటిపై అనేక ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రంపచోడవరం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. తెల్లవారుజామున మారేడుమిల్లి- చింతూరు మధ్యనున్న గాటి పై జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం సిపిఎం నాయకత్వం మాట్లాడుతూ ఘాటీ లో ఉన్న మలుపుల యొక్క తీవ్రతను బస్సు డ్రైవర్ గుర్తించకపోవడం వలన ఈ సంఘటన జరిగిందని అన్నారు. ఈ ఒక్క ప్రమాదమే కాదని ఘాటి రూట్లో అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ ప్రభుత్వాలు ఆ సమయంలో హడావుడి చేసి ఆ తీవ్రతను గుర్తించే దాంట్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందుకే ఈ ప్రమాదాలు మరల మరల పునరావృతం అవుతున్నాయని ఆరోపించారు. గాటి రూట్ లో జరుగుతున్న ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని ఆ రహదారిని జాతీయ రహదారిలా వెడల్పు చేయడంతో పాటు రాత్రిపూట కనపడేటట్లు రేడియం, లైటింగ్స్ ఏర్పాటు చేయాలని, మలుపులని డ్రైవర్లు గుర్తించే విధంగా రహదారి మధ్యలో మరియు రహదారికి ఇరువైపులా వైట్ బోర్డర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మలుపులు ఉన్నచోట లోయల ప్రమాదాన్ని గుర్తించేందుకు ఐరన్ బార్కెడ్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరగడం చాలా బాధాకరమని, ప్రభుత్వం ఇప్పటికైనా సరైన రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించేందుకు కదలండి

**-52% రిజర్వేషన్లే లక్ష్యంగా రావులపాలెం సభకు భారీగా తరలిరండి -బీసీ చైతన్య వేధిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ ఉద్ఘాటన**

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో బీసీల శక్తిని, ఐక్యతను చాటిచెప్పేందుకు, తమ న్యాయమైన హక్కులు సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని బీసీ చైతన్య వేధిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ బీసీ ప్రజానీకానికి ఉద్వేగభరితమైన పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం ఈతకోట గ్రామంలో నిర్వహించబోయే బీసీల భారీ బహిరంగ సభను అఖండ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 52 శాతం రిజర్వేషన్లు సాధించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

-పోరాట పత్రం ఆవిష్కరణ

సభ నిర్వహణకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం కాకినాడ అచ్యుతాపురంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు నివాసంలో అత్యంత వైభవంగా శుక్రవారం జరిగింది. జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ ఈ పోరాట పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరవల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... "బీసీలు అంటే ఓటు బ్యాంకు కాదు, ఈ దేశానికి వెన్నెముక. మన హక్కులను ఎవ్వరూ దయతో ఇవ్వరు, పోరాడి సాధించుకోవాలి. ఈ రావులపాలెం సభ బీసీల ఆత్మగౌరవానికి వేదిక కావాలి," అని ఉద్వేగంతో పిలుపునిచ్చారు. ఇది మన ఉనికి కోసం, భవిష్యత్తు కోసం!

- బీసీల ప్రధాన డిమాండ్లు

ప్రభుత్వం తక్షణమే పరిగణించాల్సిన కీలక డిమాండ్లను బీసీ నాయకులు గళమెత్తి వినిపించారు. 52% రిజర్వేషన్లు , స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం తప్పనిసరిగా 52% రిజర్వేషన్లు అమలు చేయాలి. బీసీల వర్గీకరణ, పెరిగిన 52% రిజర్వేషన్లను ఎ.బి.సి.డి.లుగా వర్గీకరించి, అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలి. సమగ్ర కుల గణన, బీసీల వాస్తవ జనాభా, సామాజిక స్థితిని తెలుసుకోవడానికి తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలి. బీసీ రక్షణ చట్టం తదితరాలకై సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. బీసీలపై దాడులు, వివక్షను అరికట్టడానికి



ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని, చట్టసభల్లో రిజర్వేషన్లు ,93 బీసీ కులాల ఐక్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు డిమాండ్ చేసారు. చట్టసభల్లోనూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి. మహిళా సబ్ కోటాకై ఎయనమదల రవి డిమాండ్ చేసారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటాను కేటాయించి వారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని పెంకే రాజు డిమాండ్ చేసారు.

-ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్ల పునఃసమీక్ష

ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునఃపరిశీలించాలి. సభకు సంఘీభావం తెలిపిన నేతలు ఈ పోరాటంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, మట్టపర్తి సూర్యచంద్రరావు, యనమదల రవి, 93 బీసీ కులాల ఐక్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు వాసంశెట్టి భీమరాజు, రాయుడు సుధాకరరావు, పంపన రామకృష్ణ, బీసీ చైతన్య వేధిక నాయకులు పెంకే రాజు, పెంకే శివ, పెంకే వెంటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వీరంతా బీసీల ఐక్యతకు ప్రతీకగా నిలిచారు. "ప్రభుత్వాలు మన శక్తిని గుర్తించాలంటే... డిసెంబర్ 28న రావులపాలెం మైదానం లక్షలాది బీసీల గర్జనతో మారుమోగాలి. ప్రతి బీసీ కుటుంబం తరలి రావాలి..! ఈ సభ మన హక్కుల తొలి విజయం కావాలి..!" అని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

**-శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రతి శుక్రవారం నాడు ప్రత్యేకంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు తీసుకుంటా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం జగన్నాధపురం శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175



నియోజకవర్గాలలో గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎన్ జిజిఒ అసోసియేషన్ -నూతన కార్యవర్గం ఎన్నిక...



అమలాపురం, మేజర్ న్యూస్ : ఎపిఎన్ జిజిఒ అసోసియేషన్ డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్నికల లో భాగంగా పెన్షనార్స్ అసోసియేషన్ బిల్డింగ్ అమలాపురం నందు జరిగిన నామినేషన్ కార్యక్రమంలో ఉన్న 17 పోస్ట్ లకు గాను 17 నామినేషన్స్ రావడం కారణంగా ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి బి. సత్యనారాయణరెడ్డి తెలియచేసారు. ఎన్నిక అయిన సభ్యులు ప్రెసిడెంట్ ఎం వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్ రామారావు, వైస్ ప్రెసిడెంట్ లు గా జె మల్లికార్జునుడు, చిట్టిబాబు, సూర్యారావు, టి.ఏసుబాబు, ఆర్ నరసింహారాజు, వైస్ ప్రెసిడెంట్ ఉమెమ్, కె లోవలక్ష్మి సెక్రటరీ, కె పి వి వి.కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ , ఎం శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరి వి.సీతారామరాజు, డి. రామకృష్ణ, జి వెంకటేశ్వరరావు , ఎస్. వి. రామారావు, డి.పృద్వీరాజ్ , జాయింట్ సెక్రటరీ విమెన్ కృష్ణవేణి, కోశాధికారిగా జి. సురేష్ సింగ్ ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ ఎన్నికకు అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి. రమేష్ అబ్జార్వరగా టి. జానకి వ్యవహారించారు.

## వికసిత్ భారత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవాపథకం వాలంటీర్లు వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్- 2026 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎస్ అను భార్గవి, బి సూర్యప్రకాష్, డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆకుల సాయి పవన్ "విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్- 2026" రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మొదటి రెండు దశలు ఆన్లైన్లో నిర్వహించగా మూడవ దశ రాష్ట్రస్థాయి పోటీలు శనివారం గుంటూరు, నాగార్జున విశ్వవిద్యాలయంలో జరగనున్నాయి. పది విభాగాలలో రెండు దశలలో జరిగిన ఈ పోటీలలో మూడు విభాగాలలో ఆదిత్య విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత రథసారథులని, అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు విద్యా సాంస్కృతిక సాంకేతిక రంగాలలో ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజేతలను అభినందించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి అశ్విని మరియు అధ్యాపకులు అభినందించారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

**-ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లాలో 46 బెంచిలు ఏర్పాటు**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత**



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 13న 4వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్‌బౌన్స్, యాక్సిడెంట్, బ్యాంకుల కేసులు, ప్రీ-లిటిగేషన్ తదితర కేసులను పరిష్కరించనున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 46 బెంచిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గౌరవ హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలానా కేసులను కూడా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖకు సంబంధించిన డ్యూటీ పేయిడ్, నాన్-డ్యూటీ పేయిడ్ కేసులు కూడా రాజీ ద్వారా ముగించుకోవచ్చని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కోసం మొత్తం 18,035 కేసులను రాజీ పరిష్కారానికి గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీ ద్వారా తమ కేసులను వేగంగా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.